# ముఖ్యమంత్రికి బాధితురాలు

# నాగవల్లి సరళ విజ్ఞప్తి

- మేడిగడ్డ కేసులో తన భర్తపై పగబట్టారు
- కాపుకాచి అతి కిరాతకంగా హత్య చేశారు
- ప్రధాన కారకులను తప్పించే ప్రయత్నంలో పోలీసులు
- తన కుటుంబ సభ్యులకు ప్రాణభయం ఉందంటూ వేడుకుంటుంది
- తనతో పాటు తన పిల్లలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేస్తుంది




**భూపాలపల్లి/ఫిబ్రవరి 27(జర్నలిస్ట్ వార్త):** భూపాలపల్లి జిల్లాలో ఇటీవల రాజకీయ పన్నాగంతో కాపుకాచి అతి కిరాతకంగా నాగవెల్లి రాజలింగమూర్తిని చంపారని తన భార్య సరళ తెలిసింది. గురువారం తన కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆమె కూతురుతో కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త చంపబడ్డది 2 గుంటల స్థలం విషయంలో కాదని తేల్చి చెప్పింది. రాజకీయ కుట్రలో భాగంగానే తన భర్త చంపబడ్డారని చెప్పుకొచ్చింది. మేడిగడ్డపై కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని ఫిర్యాదు చేసినందుకే తన భర్త పై రాజకీయ నాయకులు పగబట్టి చంపినారు. విద్యుత్ అధికారుల సహాయంతో పట్టణమంతా కరెంటు ఉన్నప్పటికీ కేవలం తన భర్త ఇంటికి తిరిగి వచ్చే దారిలో మాత్రమే కరెంటు లేకుండా చేసి కిరాతకంగా తన భర్తను హతమార్చారు. ప్రధాన నిందితులను దారి తప్పించే ప్రయత్నంలో భాగంగా పోలీసులే కేసును తప్పుతోవ పట్టిస్తున్నారు. ఫిర్యాదు చేసిన వారిని ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తే వారు రాజకీయంగా పలుకుబడి ఉన్న పెద్దలు, వారిపై కేసులు పెడితే అలా వెళ్లి ఇలా వస్తారు. మీకు న్యాయం జరగదు అందువల్లే మిగతా వారిపై కేసు నమోదు చేసి నష్టపోయిన తమ కుటుంబానికి న్యాయం చేసే ప్రయత్నంలో ఉన్నామని పోలీసులు దారి తప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం తనతో పాటు తన కుటుంబ సభ్యులకు ఆమె భర్తను చంపిన వారితో ప్రాణభయం ఉంది. తనకు తన పిల్లలకు రక్షణ కల్పించాలంటూ, సిబిఐ అధికారుల చేత ప్రత్యేక విచారణ జరిపించి తన భర్తను హతమార్చిన నేరస్థులను చట్టపరంగా శిక్షించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తుంది. రాజకీయ పరిణామాలతో ఓ కుటుంబం భయభ్రాంతులకు గురవుతూ వణికి పోతుంది. కోట్ల రూపాయల ప్రజాధనాలను దుర్వినియోగం చేస్తున్నారని అభిప్రాయపడ్డ వ్యక్తి రాజలింగమూర్తి ఫిర్యాదు చేయడం వల్లే తన ప్రాణాలు కోల్పోయారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తన కుటుంబ సభ్యులకు ప్రాణభయం ఉందని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయడం వల్ల ప్రయోజనం ఉంటుందా? సిబిఐ ద్వారా విచారణ జరిపించి రాజకీయ కుట్రలో భాగంగా తనకు భర్తను చంపిన నేరస్తులను గుర్తించి చట్టపరంగా శిక్షించేలా చర్యలు చేపట్టనున్నారా? చూసి చూడాల్సిందే మరి..